Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143



WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774




Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 105 | Tuesday 25.03.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి : 6 | సంచిక : 105 | మంగళవారం 25. 03. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4


## ముందస్తు జాగ్రత్తల ద్వారా వడదెబ్బ మరణాలు...

# నివారించవచ్చును



### రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదు : సీఎం

### రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు- వేసవి ప్రణాళికపై సీఎం

### అధికారలకు స్పష్టమైన ఆదేశాలు జారీ

### పార్లమెంటులోని కాఫీ ప్రియులకు శుభవార్త: సీఎం

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య కనిపించకుండా చూడాలని....అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో నేడు సమీక్ష నిర్వహించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

**ప్రభుత్వం తరపున మజ్జిగ :**

ఎండల తీవ్రతపై ముందుగా వివిధ విభాగాల నుంచి సమాచారం తెప్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులకు సీఎం సూచించారు. ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేసి... వారు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు జాగ్రత్తల ద్వారా వడదెబ్బ మరణాలు నివారించవచ్చని అన్నారు. మార్కెట్లు, బస్టాండ్లు, కూలీ అడ్డాలు, ఇతర జన సమూహం ఉండే ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ శాఖల పరంగా సహకారం అందించాలని సూచించారు. 2014-19 మధ్య కూడా ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం తరపున మజ్జిగ అందించామని... ఈసారి కూడా ఎండలు తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాలో

మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి ఫ్లైయిట్ మోడ్...

# ముఖ్యమంత్రి..

### ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా




హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ సీఎం అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గత 15 నెలల్లో 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు సాధించుకొచ్చింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పాలన హైదరాబాద్ కేంద్రంగా నడుస్తోందా లేదా ఢిల్లీ కేంద్రంగా నడుస్తోందా అని నిలదీశారు. ఈ ముఖ్యమంత్రి ఏం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి వెళ్లి పర్మిషన్ తీసుకోవాలని అన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా బాన్సువాడలోని జామా మసీద్‌లో ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ లో మాజీ ఎమ్మెల్యే

మిగతా 2 లో

## ఇకపై బెట్టింగ్‌లు...

# ప్రమోట్ చేయను

### : యాంకర్ శ్యామల



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఆన్ లైన్ బెట్టింగ్ ను ప్రమోట్ చేశారనే కేసులో వైసీపీ నాయకురాలు, యాంకర్ శ్యామల పోలీసు విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో శ్యామలను పోలీసులు దాదాపు రెండున్నర గంటలకు పైగా విచారించారు. విచారణ ముగిసిన అనంతరం మీడియాతో శ్యామల మాట్లాడుతూ... బెట్టింగ్ ను ఇకపై ప్రమోట్ చేయనని చెప్పారు. బాధ్యతగల పౌరురాలిగా ఇలాంటి వాటికి దూరంగా ఉంటానని చెప్పారు. బెట్టింగ్ యాప్స్

మిగతా 2 లో

## పార్టీని నిలబెట్టుకోవడమే...

# ప్రధానం : పవన్

### తమిళనాడులోకి జనసేన ఎంట్రీపై... పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు
### ప్రజలు కోరుకుంటే తమిళనాడులోకి జనసేన అడుగుపెడుతుందన్న పవన్
### సినీ నటులు రాజకీయాల్లో గెలవడం అంత ఈజీ కాదని వ్యాఖ్య
### విజయ్, పళనిస్వామి కెమిస్ట్రీ వర్కౌట్ అవుతుందో? లేదో? చెప్పలేనన్న పవన్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** జనసే న పార్టీ విస్తరణపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజల కోరిక మేరకు జరగా లని ఉంటే... తమిళనాడులో జనసేన కచ్చితంగా అడుగు పెడుతుందని ఆయన అన్నారు. తమిళనాడు ముఖ్య మంత్రి స్టాలిన్ మంచి వ్యక్తి అని... ప్రత్యర్థులపై పగ తీర్చుకోవాలనే ఉద్దేశం లేని ఆయన ఉదార వైఖరిని అభి

మిగతా 2 లో

## దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో...

# శ్రీవారి ఆలయాలు నిర్మిస్తాం..

### తిరుమలలో ఈ రూల్స్ పాటించాల్సిందే.. టీటీడీ సంచలన నిర్ణయం



తిరుమల, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ ::** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన టీటీడీ పాలకమండలి సోమవారం సమావేశం అయింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2025-26వ సంవత్సరం వార్షిక బడ్జెట్‌ను రూ. 5258. 68 కోట్లతో పాలకమండలి ఆమోదం తెలిపింది. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ముంతాజ్ హెూటల్ నిర్మాణానికి వేరేచోట భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు టీటీడీని ఆదేశించారని తెలిపారు. అలిపిరి వద్ద ఉన్న 35.24 ఎకరాలతో పాటు 15ఎకరాల టూరిజం భూమిని టీటీడీ స్వాధీనం చేసుకొని.. ప్రత్యామ్నాయంగా 50ఎకరాల

మిగతా 2 లో

## కూటమి ప్రభుత్వం...

# బీమాను ఎత్తేసింది

### ఉచిత పంటల బీమాను రైతుల హక్కుగా అమలు చేశాం: జగన్
### రైతు భరోసా నిధులూ ఇవ్వలేదని మాజీ సీఎం ఆరోపణ
### సున్నా వడ్డీ రుణాలను ఎగ్గొట్టిందని మండిపడ్డ జగన్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఆంధ్రప్రదేశ్ లో అకాల వర్షం కారణంగా పులివెందుల నియోజకవర్గంలో పంట నష్టపోయిన అరటి రైతులను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సోమవారం

మిగతా 2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో...

# తలదించుకోవాలి

### ఆ బిడ్డ దీన స్థితికి బాధ్యులు ఎవరు? : హరీశ్ రావు
### ఎంఎంటీఎస్ రైల్లో ఉద్యోగినిపై అత్యాచార యత్నం
### రాష్ట్రంలో ప్రతి నెల 250 అత్యాచార ఘటనలు నమోదవుతున్నాయన్న హరీశ్



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ ::** ఎంఎంటీఎస్ రైల్లో ఉద్యోగినిపై అత్యాచార యత్నం కలకలం రేపింది. ఈ ఘటన యావత్ తెలంగాణ సమాజాన్ని కలచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఇలాంటి దారుణాలు జరుగ

మిగతా 2 లో

# సంపాదకీయం

## రాజకీయ పార్టీల పేరుతో బోగస్ ఐటీ క్లెయిమ్స్....

దేశంలో రిజిస్టర్ అయి గుర్తింపులేని రాజకీయ పార్టీలు ఫుల్ జోరుమీదున్నాయి. ఓట్ల రూపంలో కాదు.. ఫండింగ్ లో. అవును మీరు వింటున్నది నిజమే.. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ కూడా వీటి ముందు దిగదుడుపే మరి. నిజానికి రాజకీయ పార్టీ పెట్టిన వారు ఏం చేయాలి.. ఎన్నికలు వస్తే అభ్యర్థులను పోటీకి పెట్టాలి. జనంలోకి వెళ్లి ప్రచారం చేయాలి. మరి వీటికి జనం ఇచ్చే విరాళాలే కీలకం. అందుకే ఫండింగ్ తీసుకుంటాయి. పార్టీని రన్ చేసుకుంటాయి. కానీ ఈసీ గుర్తింపులేని, అడ్రస్ లేని కొన్ని రాజకీయ పార్టీలు.. విచిత్రంగా.. ఎన్నికల్లో ప్రచారం చేయడం కంటే.. పార్టీకి విరాళం ఇవ్వడం వల్ల కలిగే ఐటీ మినహాయింపు బెనిఫిట్స్ గురించి ఫుల్ జోష్ తో ప్రచారం చేస్తుంటాయి. ఎందుకంటే వారి లెక్కలు వారికి ఉన్నాయి మరి. జస్ట్ పొలిటికల్ ఫండింగ్ కోసమే నడిచేవి పెరుగుతున్నాయనడానికి తాజాగా బయటికొస్తున్న బోగస్ క్లెయిమ్ లెక్కలే నిదర్శనం.. కానీ చాలా మంది ఇదే లూప్ హోల్ ను అడ్డం పెట్టుకుని బోగస్ క్లెయిమ్ గేమ్ నడిపిస్తున్నారు. ఇందుకోసం పొలిటికల్ పార్టీలను వాడుకుంటున్నట్లుగా తేలింది. 2022 నుంచి 2024 మధ్య ఏకంగా పది వేల కోట్ల రూపాయల స్కాం నడిచిందన్న మ్యాటర్ తెరపైకి వచ్చింది.మనది ప్రజాస్వామ్య దేశం. రాజకీయ పార్టీ పెడితే కామన్ మ్యాన్ కు లేని బెనిఫిట్స్ ఎన్నో వచ్చి పడుతాయి. మొన్నటిదాకా పార్టీలకు విరాళం ఎవరు ఇస్తున్నారో కూడా తెలియకపోయేది. సుప్రీం తీర్పుతో ఇది మారింది. సో సరిగ్గా ఇలాంటి బెనిఫిట్స్ ను క్యాష్ చేసుకునేందుకే రాజకీయ పార్టీ అవతారం ఎత్తుతారు కొందరు. జస్ట్ పాన్ డబ్బా మాదిరిగా పార్టీ ఆఫీస్ ఉంటుంది. ఒక కుర్చీ, ఒక టేబుల్ అంతే. అది కూడా సాదాసీదా ఏరియాల్లోనే. చుట్టు పక్కల వారికి కూడా ఏం డౌట్ రాదు. కానీ ఆ పార్టీ అకౌంట్లలో మాత్రం లక్షలు, కోట్ల ట్రాన్సాక్షన్స్ ఆ డబ్బా ఆఫీస్ నుంచే నడిపిస్తుంటారు. అక్కడే గేమ్ ఉంది మరి. ఇక్కడ మనం అన్ని గుర్తింపు లేని పార్టీలను పాయింట్ అవుట్ చేయడం లేదు. ఐటీ నిఘాలో తేలిన విషయాలనే ప్రస్తావిస్తున్నాం.మూడేళ్లలో ఏకంగా 10 వేల కోట్ల రూపాయల మేర స్కాం నడిచినట్లు ప్రాథమికంగా ఐడెంటిఫై చేసింది.2022 నుంచి 2024 వరకు రెండేళ్లలో 3,260కి పైగా ఇలాంటి పార్టీలకు ఇంత మొత్తం ఫండింగ్ గా వచ్చిందని తేలింది. రాజకీయ పార్టీలు విరాళాలు సేకరించడం తప్పు కాదు. కానీ పోటీ పెట్టకుండా, ఖాతాల నుంచి డబ్బును ఎక్కడికి తీసుకెళ్తున్నారు.. ఎటు మళ్లిస్తున్నారో చూస్తే అసలు డౌట్లన్నీ బయటికొస్తున్నాయి. షెల్ కంపెనీలకు వెళ్తున్నట్లు, థర్డ్ పార్టీలకు చేరుతున్నట్లుగా ఐటీ శాఖ గుర్తించింది. నిజానికి గుర్తింపు లేని పార్టీల్లో 75 శాతం అసలు పోటీనే పెట్టడం లేదని సాక్షాత్తూ ఎన్నికల సంఘమే గుర్తించింది. ఇందులోనూ 90 శాతం పార్టీలు ట్యాక్స్ బెనిఫిట్స్ కోసం కచ్చితంగా ఇవ్వాల్సిన రిపోర్ట్స్ ను రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇవ్వట్లేదని ఐడెంటిఫై చేశారు.ఈసీ గుర్తింపు పొంది, దేశ రాజకీయాలను శాసిస్తున్న జాతీయ, ప్రాంతీయ పార్టీల కంటే గుర్తింపు లేని పొలిటికల్ పార్టీల ఖజానా గలగలలాడుతోంది. ఒక్కసారి ఆ లెక్కలు చూద్దాం. 2025 జనవరిలో ఎన్నికల సంఘం తన తాజా ఆడిట్ రిపోర్ట్ లో ఇచ్చిన లెక్కల ప్రకారం బిజెపి వద్ద 7,113 కోట్ల క్యాష్, అలాగే బ్యాంకు బ్యాలెన్స్ ఉంది. అదే కాంగ్రెస్ వద్ద 857.15 కోట్ల రూపాయలున్నట్లు తేలింది. సో ఈ లెక్కలతో పోల్చితే గుర్తింపులేని పార్టీల మ్యాటర్ జోరుగా ఉంది. మరో విషయం.. సీబీడీటీ కూడా ఈ లెక్కల్ని కాలిక్యులేట్ చేయగా.. ట్యాక్స్ పేయర్స్ ఇస్తున్న విరాళాలకు.. ఫండింగ్ తీసుకుంటున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలు చూపిస్తున్న లెక్కలకు అస్సలు మ్యాచింగ్ కుదరట్లేదు. సో ఎలక్టోరల్ ఫండింగ్ ను దుర్వినియోగం చేస్తున్నారని అఃఉ హైలెట్ చేసింది.గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు 5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విరాళాలు ఇచ్చిన వారిని ఐటీ శాఖ లిస్టవుట్ చేసింది. 2022-23లో దాతలు ఐటీ చట్టంలోని 80ఉఉః అలాగే 80ఉఉఅ కింద కలిపి 10,975 కోట్ల రూపాయలకు పైగా పన్ను మినహాయింపును క్లెయిమ్ చేసినట్లు ఐటీ డేటా చెబుతోంది. రాజకీయ పార్టీలు ప్రకటించిన విరాళాల లెక్కలు చూస్తే కేవలం 4,858 కోట్ల రూపాయలు మాత్రమే ఉంది. అదే సమయంలో 6,116 కోట్ల విరాళాలు అందుకున్నట్లు గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఎందుకు బయటపెట్టలేకపోయాయన్న ప్రశ్నలు అలాగే ఉన్నాయి. వీటిని ఎన్నికలు ప్రచారం వంటి వాటికి ఖర్చు చేయకుండా వేరే అవసరాలకు మళ్లించినట్లు స్పష్టంగా అర్థమవుతున్న విషయం. ఐటీ శాఖ డౌట్లు పెరగడం, స్క్రూటినీ పెంచడంతో 2023-24లో అదనపు విరాళాల సంఖ్య సగానికి తగ్గి 3,053 కోట్లుగా లెక్క తేలింది. సో పన్ను మినహాయింపు కోరుకునే నెంబర్ ఒకలా ఉంటే.. పార్టీలు చూపిస్తున్న స్లిప్స్ మాత్రం ఇంకోలా ఉంటున్నాయి. లెక్క కుదరడం లేదు. గుర్తింపులేని రాజకీయ పార్టీలకు హైదరాబాద్ కు చెందిన పలువురు సాఫ్ట్ వేర్ నిపుణులు పెద్ద మొత్తంలో ఫండింగ్ చేస్తున్నట్లు లేటెస్ట్ గా ఇన్ కమ్ ట్యాక్స్ డిపార్ట్ మెంట్ దృష్టికి వచ్చింది. ఇలాంటి పార్టీలపై ఐటీ నిపుణులకు ప్రేమ ఎందుకు పెరిగిందో చూస్తే అసలు లెక్కలన్నీ బయటపడ్డాయి. విరాళాలు ఇచ్చినట్లు నటిస్తూ ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80ఉఉఅని వాడుకుని క్లెయిమ్ చేసుకున్నట్లు గుర్తించారు. ఇలా హైదరాబాద్ సిటీలోని 36 కంపెనీలకు చెందిన వారిలో ఎక్కువ వేతనాలు ఉండే ఐటీ నిపుణులు ఇలా విరాళం ఇచ్చి ట్యాక్స్ మినహాయింపు కోసం 110 కోట్ల రూపాయల రీఫండ్ కు అప్లై చేసినట్లు ఐటీ శాఖ దర్యాప్తులో తేలింది.ఏడాది 46 లక్షల రూపాయల వేతనం ఉన్న సాఫ్ట్ వేర్ ఎంప్లాయీ.. ఒక గుర్తింపు లేని రాజకీయ పార్టీకి 45 లక్షల విరాళం ఇచ్చినట్లు క్లెయిమ్ చేయడంతో ఐటీ శాఖ లోతుగా దర్యాప్తు చేసి ఈ మ్యాటర్ ను బయటపెట్టింది. ఇలాంటి మోసపూరిత రిఫండ్ క్లెయిమ్స్ పై ఐటీ శాఖ నజర్ పెట్టడంతో చాలా వరకు తగ్గాయి. అయినా సరే కొందరు ఎవరికీ దొరుకుతాం అన్న ఉద్దేశంతో రెచ్చిపోతూనే ఉన్నారు. కమిషన్లు తీసుకుని విరాళాలు స్వీకరిస్తున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలు ఎక్కువగా గుజరాత్, తెలంగాణ సహా మరికొన్ని రాష్ట్రాల్లో ఉన్నట్లు ఐడెంటిఫై చేశారు. ఇలా తప్పుడు క్లెయిమ్ లు చేసిన వారు ఎవరైనా ఉంటే.. 200 శాతం ఫైన్ నుంచి తప్పించుకునేందుకు మార్చి 31, 2025 లోపు అప్డేట్ చేసిన ఐటీ రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. లేకపోతే ఐటీ శాఖ ఫైన్ సహా శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐటీ సెక్షన్ 80 జీజీసీని దుర్వినియోగం చేయొద్దని ఐటీ శాఖ అలర్ట్ చేస్తోంది. ఇలా నకిలీ విరాళాలు ఇస్తూ పన్ను రిటర్న్ లలో మోసపూరిత క్లెయిమ్స్ చేయొద్దని సూచిస్తున్నారు. ఈ చర్యలు ఫలించి డిసెంబర్ 2024 వరకు, దాదాపు 90 వేల మంది పన్ను చెల్లింపుదారులు తప్పుడు తగ్గింపు క్లెయిమ్‌లను ఉపసంహరించుకున్నారు.చట్టం ప్రకారం, పన్ను నుంచి తప్పించుకోవడానికి రాజకీయ పార్టీకి విరాళం ఇవ్వగల మొత్తానికి ఎలాంటి పరిమితి లేదు. ఇది కూడా చాలా మందికి కలిసి వస్తోంది. అయితే మీ నియోజకవర్గాల్లో పోటీ పెట్టని గుర్తింపు లేని రాజకీయ పార్టీకి 5 లక్షలు ఆపై విరాళం ఇచ్చి.. సెక్షన్ 80ఉఉఅ కింద ట్యాక్స్ బెనిఫిట్ క్లెయిమ్ చేసుకుంటే? ఈజీగా ఐటీ శాఖకు దొరికిపోవడం ఖాయమే. సో బీ అలర్ట్. కొన్ని గుర్తింపు లేని రాజకీయ పార్టీల వల్ల మిగితా వాటికి కూడా చెడ్డపేరు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.

## దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో...

భూమిని మరో ప్రదేశంలో ప్రభుత్వానికి కేటాయిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. శ్రీవాణి ట్రస్టుతో పాటు నూతనంగా ఏర్పాటు చేయబోయే మరో ట్రస్టు ద్వారా వచ్చే విరాళాలతో ఈ ఆలయాలను నిర్మిస్తామని అన్నారు. శ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేకంగా కమిటీని నియమిస్తున్నామని చెప్పారు. శ్రీవారి ఆస్తులకు సంబంధించి న్యాయస్థానాల్లో పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్తులను తొలగిస్తామని ప్రకటించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తాం..ఇప్పటికే పలువురు సీఎంలు ఆలయ నిర్మాణాలకు ఆమోదం తెలిపారని గుర్తుచేశారు. ఏపీలో పలు చోట్ల నిలిచి పోయిన దేవాలయాలను పునర్ నిర్మించాలని ఈ సమావేశంలో నిర్ణయించామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. పోటు కార్మికులకు జీఎస్టీ భారం లేకుండా జీతం రూ.43 వేలు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. సైన్స్ సిటీకి టీటీడీ కేటాయించిన 20 ఏకరాల స్థలాలను రద్దు చేశామన్నారు. టీటీడీ ఉద్యోగులకు మూడు నెలలకు ఒక్కసారి సుపథం ద్వారా దర్శనం కల్పిస్తామని ప్రకటించారు. లైసెన్స్ లేని హ్యాకర్ల నిర్మూలనకు రెవెన్యూ, విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. టీటీడీ ఉద్యోగుల నేమ్ బ్యాడ్జ్‌లు ఏర్పాటుపై అధ్యయనం చేశామని తెలిపారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు గతంలో మాదిరిగానే ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సూచించామని చెప్పారు. తిరుపతి గంగమ్మ, తలకోన, కర్నూల్ జిల్లాలో బుగ్గ, అనకాపల్లిలోని ఉపమాక, ధర్మవరం, తెలంగాణలోని కొడంగల్, సికింద్రాబాద్, కరీంనగర్‌లలో నూతనంగా ఆలయాలు నిర్మిస్తున్నామని ప్రకటించారు. 180 మంది కాంట్రాక్టు లెక్చరర్‌లకు జీత భత్యాల పెంపుపై కమిటీ వేశామని చెప్పారు. వికలాంగులు, వృద్ధులకు ఆఫ్‌లైన్‌లో టికెట్స్ జారీపై కమిటీ వేశామని అన్నారు. పాత ఆగమ సలహా మండలిని రద్దు చేశామని.. త్వరలోనే నూతన కమిటీని నియమిస్తామని స్పష్టం చేశారు. శ్రీనివాసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేశామని అన్నారు. గూగుల్ సంస్థ ద్వారా తిరుమల కార్యకలాపాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

## పార్టీని నిలబెట్టుకోవడమే...

చాల్సిందేనని చెప్పారు. పార్టీ పెట్టడం ముఖ్యం కాదని... దాన్ని నిలబెట్టుకోవడమే ప్రధానమని అన్నారు. రాజకీయాల్లో ఎంతో ఓపిక అవసరమని చెప్పారు. సినీ నటులు రాజకీయాల్లో గెలవడం అంత ఈజీ కాదని అన్నారు. ఆ ఘనత కేవలం ఎన్టీఆర్ కు మాత్రమే సాధ్యమయిందని చెప్పారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అద్భుతమని కితాబునిచ్చారు. తమిళనాడులో అన్నాదురై, ఎంజీఆర్ ను తాను ఆదర్శంగా తీసుకుంటానని తెలిపారు. ఎన్టీఆర్, ఎంజీఆర్ లకు వచ్చిన అవకాశం మరెవరికీ రాలేదని చెప్పారు. మనం ఎంత పాప్యులర్, మన వద్ద ఎంత డబ్బు ఉందనేది ముఖ్యం కాదని... మన ఐడియాలజీ ప్రజల్లోకి ఎంతవరకు వెళ్లిందనేదే ముఖ్యమని అన్నారు. రాజకీయరంగం అత్యంత కఠినమైనదని... ఇక్కడ అందరూ శత్రువులేనని పవన్ చెప్పారు. రాజకీయాల వల్ల వ్యక్తిగత జీవితం ప్రభావితమవుతుందని తెలిపారు. తమిళనాడులో విజయ్, పళనిస్వామి కెమిస్ట్రీ వర్కౌట్ అవుతుందో? లేదో? తాను చెప్పలేనని అన్నారు. ఇరువైపులా ఓట్ల షేరింగ్ జరుగుతుందా? అనేది కూడా అనుమానమేనని చెప్పారు. ఏపీలో టీడీపీ, జనసేన మధ్య కెమిస్ట్రీ వర్కౌట్ అయిందని అన్నారు. తమిళనాడులో టీవీకే, ఏఐఏడీఎంకే పార్టీ కార్యకర్తల మధ్య సమన్వయం కుదురుతుందో? లేదో? చెప్పలేమని అన్నారు.

## కూటమి ప్రభుత్వం...



పరామర్శించారు. ఉదయం వైఎస్సార్ జిల్లా తాతిరెడ్డిపల్లికి జగన్ చేరుకున్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్టం వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో పంట బీమాను రైతుల హక్కుగా అమలుచేశామని చెప్పారు. రైతు భరోసా నిధులు క్రమం తప్పకుండా అందించామని గుర్తుచేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక పంట బీమాకు మంగళం పాడారని విమర్శించారు. గత ఏడాదికి చెందిన రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా ఆపేసిందని మండిపడ్డారు. రైతు భరోసా కాదు తాము అధికారంలోకి వచ్చాక రైతుకు రూ.26 వేలు అందిస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు 26 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. 'కళ్లు మూసుకుంటే ఏడాది గడిచిపోయింది. మళ్లీ కళ్లుమూసుకుని తెరిస్తే మూడేళు గడిచిపోతాయి. రైతు సోదరులకు ఒకటే చెబుతున్నా.. మూడేళ్లు ఓపిక పడితే వచ్చేది మన ప్రభుత్వమే. అధికారంలోకి వచ్చాక ఇప్పుడు నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటాం.ఇప్పుడు పెండింగ్ లో పెట్టిన నిధులను విడుదల చేస్తాం. ఇన్ పుట్ సబ్సిడీతో పాటు పంట బీమా, రైతు భరోసా నిధులు అందజేస్తాం' అని జగన్ చెప్పారు. ప్రస్తుతం వైసీపీ ప్రతిపక్షంలో ఉందని గుర్తుచేస్తూ.. అయినప్పటికీ పార్టీ తరఫున రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపడతామని వివరించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు పంట బీమా డబ్బులు అందించేలా చూస్తామన్నారు. అదేవిధంగా, వైసీపీ తరఫున కూడా ఎంతోకొంత సాయం అందించే ప్రయత్నం చేస్తామని మాజీ సీఎం జగన్ రైతులకు హామీ ఇచ్చారు.

## ముందస్తు జాగ్రత్తల ద్వారా వడదెబ్బ మరణాలు...

పశుగ్రాసం కొరతతో పాటు పశువులకు తాగునీరూ లభించని పరిస్థితి ఉంటుందని, ఇలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పశువులకు నీరు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటి తొట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అనేది అధికారులు గ్రహించి, ఆ మేరకు ప్రభుత్వ ఆలోచనలను అమలు చేయాలని సీఎం అన్నారు. వేసవిలో పశువులు, పక్షుల దాహాన్ని తీర్చుకోడానికి ఇబ్బందులు పడకుండా సాధ్యమైనంత వరకు నీటి సదుపాయం కల్పించాలని అన్నారు.

**పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు :**

పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని, తప్పనిసరిగా తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలు, కార్చిచ్చులపై అప్రమత్తంగా ఉండాలని, డ్రోన్లతో పర్యవేక్షించాలని సూచించారు. ఎవరైనా బాధ్యతా రాహిత్యంగా కార్చిచ్చుకు కారణం అయినట్లు తెలిస్తే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు జరిగే అస్కారం ఉండేపరిశ్రమల్లో మరితం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. మున్సిపాలిటీల్లో నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన రూ.39 కోట్లు విడుదలకు కూడా సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నీటి లభ్యత పెంచేందుకు గ్రామాల్లో నరేగా ద్వారా ఫాం పాండ్స్ నిర్మాణం, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. అదే విధంగా వేసవిలో నరేగా కూలీలకు అదనపు పనిదినాలు మంజూరు చేయడంతో పాటు... వారికి పని ప్రాంతంలో నీళ్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు ఉపాధి హామీ కూలీలు పనులు



ముగించుకుని ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు. ప్రజలు, ఉపాధి కూలీలు, ప్రయాణికులు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అటు, మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు బయట ప్రాంతాల్లో పని అప్పగించకుండా చూడాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్యులు, వడదెబ్బకు ట్రీట్మెంట్ అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటి నుంచే దోమల నివారణ చర్యలు చేపట్టాలని... తద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలు వ్యాధుల బారినపడకుండా చూడాలన్నారు.

**పార్లమెంటులోని కాఫీ ప్రియులకు శుభవార్త: సీఎం చంద్రబాబు :**

దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. పార్లమెంటులో కాఫీ ప్రియులకు శుభవార్త... మీరు ఇకపై పార్లమెంటు ఆవరణలోనే తయారుచేసిన అరకు కాఫీని ఆస్వాదించవచ్చు అంటూ ట్వీట్ చేశారు. "మన్ కీ బాత్ కార్యక్రమంలో అరకు కాఫీ గురించి ప్రోత్సాహ వచనాలు మాట్లాడిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. అలాగే, పార్లమెంటు ఆవరణలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేసుకునేందుకు ఎంతో ఉదారంగా అనుమతి ఇచ్చిన లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు ధన్యవాదాలు. ఈ మైలురాయి వంటి ఘటనను సాకారం చేయడంలో తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ముఖ్యంగా, పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు కావడం మన గిరిజన రైతులకు గర్వకారణం. వారి అంకితభావం, కృషి అరకు కాఫీని జాతీయస్థాయిలో ఉన్నతంగా నిలిపాయి. మనం ప్రతి కప్పును ఆస్వాదిస్తున్నప్పుడు మన గిరిజన రైతుల స్ఫూర్తిదాయక ప్రస్థానాన్ని కూడా గుర్తుచేసుకుందాం" అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు పార్లమెంటు ఆవరణలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవం ఫొటోలను కూడా చంద్రబాబు పంచుకున్నారు.

## రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్...

బాజిరెడ్డి గోవర్ధన్ , బాన్సువాడ వైస్ చైర్మన్ జుబైర్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. మైనారిటీలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నిర్ణయం తీసుకున్నా కొట్లాడటానికి బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని తేల్చిచెప్పారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యమని స్పష్టం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి ఆ సోయి లేదు**

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో ఒక్కటంటే ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నెలకు ఒకటి చొప్పున మత ఘర్షణలు చోటు చేసుకున్నాయని ఎమ్మెల్సీ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి ఏ ఒక్కరోజు ఈ ఘటనలపై సమీక్షించడం లేదని, జైనూర్ లో మూడు నెలలు ఇంటర్నెట్ బంద్ పెట్టారని, అక్కడ హిందూ ముస్లింల ఇండ్లను దహనం చేసినా ముఖ్యమంత్రికి వాటిపై సమీక్షించేంత తీరిక లేదని విమర్శించారు. బాధితులకు కనీసం పరిహారం ఇవ్వలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోలేదని ఎండగట్టారు. "తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికి మంచి చేయాలనే సంకల్పంతో కేసీఆర్ పని చేశారు. ఆ సోయి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదు. ముస్లింలకు ఇచ్చే రంజాన్ తోఫాను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టడం దారుణం. మైనార్టీల కోసం పెట్టిన బడ్జెట్ లో 25 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. ముస్లిం యువత, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకువచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోవడం లేదు' అని వ్యాఖ్యానించారు.

**పోచారం ఏం సలహాలు ఇస్తున్నారని.. అడ్వైజర్ పదవి**

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈద్ ముబారక్ చెప్పేందుకు వస్తారని, మైనార్టీల బడ్జెట్ ఎందుకు ప్రభుత్వం ఖర్చు చేయడం లేదని ఆయనను ప్రశ్నించండని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి ప్రభుత్వానికి అడ్వైజర్ అయ్యారని, ఆయన ఏం సలహాలు ఇస్తున్నారో ప్రశ్నించాలని అన్నారు. మైనార్టీ గురుకులాలు కేసీఆర్ హయాంలో ఎలా ఉన్నాయి.. ఎప్పుడు ఎలా ఉన్నాయో పోచారం శ్రీనివాస్ రెడ్డి ని ప్రశ్నించాలని అని సూచించారు. బాన్సువాడకు సాగునీళ్లు రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, కానీ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాత్రం ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కూడా ఇవ్వలేదు :** ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు కూడా విడుదల చేయడం లేదని, కొన్ని రోజుల్లోనే విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతుందని, ప్రభుత్వం వెంటనే ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలవుతున్నా ఫీ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఎండగట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం రూ.1,800 కోట్లు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి పోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మొదట ఆ బకాయిలు క్లియర్ చేసి విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నారని, పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి విద్యార్థులకు బకాయిలు ఇప్పించాలని సూచించారు.

**తులం బంగారం ఇచ్చారా?**

కేసీఆర్ షాదీ ముబారక్ కింద రూ.లక్ష మాత్రమే ఇస్తున్నారు.. కాంగ్రెస్ ను గెలిపిస్తే రూ.1.60 లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. మరి 15 నెలల్లో ఏ ఒక్కరికైనా రూ.1.60 లక్షలతో పాటు తులం బంగారం ఇచ్చారా? అని అడిగారు 15 నెలల్లో లక్షా 50 వేల కోట్లు అప్పులు చేసినా తులం బంగారం ఇవ్వలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నవారు బాజిరెడ్డి గోవర్ధన్, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, బీఆర్ఎస్ నాయకులు మొచ్చి గణేష్, సాయిబాబా, ఎజాజ్, రజాక్, సంపత్ గౌడ్, అయోషా ఫాతిమా, చాకలి సాయిలు, శివ సూరి , ఎండి ఆపోర్జ్ తదితరులు పాల్గొన్నారు



## ఇకపై బెట్టింగ్‌లు...

ద్వారా ప్రాణాలు కోల్పోయిన వారి లోటును ఎవరూ భర్తీ చేయలేరని అన్నారు. బెట్టింగ్ లకు పాల్పడటం, బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయడం తప్పేనని శ్యామల చెప్పారు. తాను చట్టాన్ని గౌరవిస్తానని... విచారణకు పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున... మాట్లాడటం సరికాదని చెప్పారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో...



ప్రభుత్వం, పోలీసులు, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కీచకుడి నుంచి కాపాడుకోవడానికి బాధితురాలు రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడిందని... గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ బిడ్డ దీన స్థితికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అత్యాచార కేసులు పెరిగాయని సాక్షాత్తు డీజీపీ ప్రకటించారని చెప్పారు. డీజీపీ చెప్పిన లెక్కల ప్రకారం ప్రతి నెల 250 అత్యాచార కేసులు నమోదవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రతి రోజు మహిళలు అత్యాచారాలు, వేధింపులు, హత్యలకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకుని చూస్తోందని హరీశ్ విమర్శించారు. మహిళలకు భద్రత కల్పించలేని కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తల దించుకోవాలని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని చెప్పడం కాదని... ముందు మహిళల మాన, ప్రాణాలకు భద్రత కల్పించాలని చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో పోలీసు అధికారి దుర్మరణం

హయత్ నగర్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం కాలనీ జాతీయ రహదారి పై రోడ్ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన లో ఆడిషన్ ఎస్పీ టి ఎమ్ నందీశ్వర బాబ్జీ అక్కడిక్కడే మరణించారు. శనివారం ఉదయం 4.30 గంటలకి వాకింగ్ వెళ్ళడానికి జాతీయ రహదారి దాటుతుండగా మొదటగా ఒక బస్ డీ కొట్టడం తో కిందపడ్డారు. వెనకాల వస్తున్న నూజివీడు డిపోకు చెందిన బస్ డి కొట్టడం తో అయన అక్కడిక్కడే మృతి చెందారు. గత మూడు రోజుల క్రితం బాబ్జీ కి ఏసీపీ నుండి ఆడిషన్ ఎస్పీ గా ప్రమోషన్ వచ్చింది,ప్రస్తుతం రాచకొండ కమిషనరేట్ లో కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహిస్తున్నారు.ఇంకో మూడు రోజుల్లో డిజిపి ఆఫీస్ లో రిపోర్ట్ చెయ్యాల్సి ఉండగా ఇంతలోనే ప్రమాదం చోటుచేసుకుంది.

## బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ......
# పాలకుంట శ్రీనివాసులు



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 24: అన్నమయ్య జిల్లా పీలేరు భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పాలకంట శ్రీనివాసులు నియమితుల య్యారు సోమవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పేటీఎం శివ ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన కార్య వర్గం కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాస్ పార్టీ ఆశయ సాధన కోసం తన తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ఎస్సీవర్గీకరణకు అధారమేదీ!


## పార్లమెంటుకు మాత్రమే చట్టం చేసే హక్కు
## కులంలో చిచ్చు పెట్టడానికి కుట్ర
## మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరు చెంగయ్య




శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 24: శ్రీకాళహస్తి ఎస్సీ వర్గీకరణకు అధారమేదీ జనాభా లెక్కలు తీయలేదు కులగణన జరగలేదు. అయినా కుల విభజన ఏలా చేస్తారని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరు చెంగయ్య ప్రశ్నించారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీవర్గీకరణ పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. జనాభా లెక్కలు, కులగణన జరిగి పదేళ్లు గడిచింది. ప్రస్తుత లెక్కలు తీయక ముందే ఏ అధికారంతో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి ముందుకొస్తారని నిలదీశారు. ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన ఒప్పందం మేరకు ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలును తెరమీదకు తెచ్చారని ఆరోపించారు. పార్లమెంటులో మాత్రమే చట్టం చే సే హక్కు ఉందని తప్ప ఇంకెక్కడా లేదన్నారు. ప్రధాని మోదీ కనుసన్నల్లోనే సాగుతున్న వర్గీకరణ కుట్రలకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నడుస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా దక్షిణాదిలో కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే ఎందుకు ఎస్సీ వర్గీకరణకు ఉత్సాహం చూపారని ప్రశ్నించారు. వర్గీకరణతో ఎస్సీల్లోని మాలలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధిక జనాభా కలిగిన మాలలను తక్కువ శాతం చూపడంలోనే కుట్ర కనిపిస్తోందన్నారు. మాలల ఓట్లతోనే ఎప్పుడూ లేని సీట్లను ఈ రోజు దక్కించుకుని విభజన ద్వారా ఎస్సీలలో చిచ్చు పెట్టడానికి కుట్ర చేస్తురని పేర్కొన్నారు. ఈ కుట్రలు, కుతంత్రాలకు తలొగ్గే పరిస్థితి లేదన్నారు. మాలల సత్తా ఏమిటో చూపించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మాలలను చైతన్య పరచి మహా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా పునరాలోచించుకుని జనాభా లెక్కలు తీసి, కులగణన జరిగిన తర్వాత ఆ ప్రాతిపదికన అమలు చేయడం ద్వారా సమన్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాలల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. నాడు వర్గీకరణ చేయమని మాట ఇచ్చిన చంద్రబాబు రాష్ట్ర విభజన అనంతరం మాలల మద్దతుతో అధికారంలోకి వచ్చారని తెలిపారు. ఆ మాట ప్రకారం ఆ సమయంలో విభజన మాట ఎత్తని చంద్రబాబు ఇప్పుడు ప్రధాని మోదీ సూచనలతో ముందుకు కదిలారని చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మాలల సత్తా చూపించి ఎకికక్కడ మాల వాడల్లో తిరగనీయకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ వర్గీకరణను అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి చింతా రాజేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగిల ధర్మయ్య, దళిత మహాసేన రాష్ట్ర నాయకులు తలారీ శ్రీనివాసులు, నాయకులు సుదర్శనరావు, అత్తివరం మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ అంబేద్కర్ సేన....
# రాష్ట్ర కార్యదర్శిగా ఎం బాలకృష్ణ

కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 24: భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు పిటియం శివప్రసాద్, ఆధ్వర్యం లో మార్చి 23న గుంటూరు ఒక ప్రైవేటు హాల్లో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర నూతన కమిటీ నియమించారు.చిత్తూరు జిల్లా నుంచి గతంలో భారతీయ అంబే ద్కర్ సేన జిల్లా కన్వీనర్ గా పనిచేస్తున్న టువంటి ఎం బాలకృష్ణ ను రాష్ట్ర కార్య దర్శిగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమా వేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి బాల కృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ లో అవకాశం ఇచ్చిన కేంద్ర కమిటీ సభ్యులకు అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు యుగణపతి కి హృదయ పూర్వక మైనటువంటి ఉద్యమ విప్లవ జై భీములు తెలియజేస్తు న్నాను అని,గత పది సంవత్సరాలు గా పీ టీ యం శివప్రసాద్ నాయకత్వంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడానని, భవిష్యత్తులో కూడా బాబాసాహెబ్ అంబేద్కర్ గారి భావ జాల స్ఫూర్తిని, భారతీయ అంబేద్కర్ సేన అధిష్టానాన్ని గౌరవిస్తూ,భారతీయ అంబే ద్కర్ సేన ప్రధాన లక్ష్యం కుల నిర్మూలన, రాజ్య సామ్యవాదం, రాజ్యాధికారమే సాధనగా పనిచేస్తానని పేర్కొనడం జరిగింది.



# సమాచార హక్కు చట్టం 2005 రికార్డుల పరిశీలన



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 24: చౌడేపల్లి ప్రభుత్వ ఉద్యోగులు తమ విధినిర్వహణలో జవాబుదారీతనం, జవాబుదారీతనం ఉండాలని సమాచార హక్కు చట్టాన్ని ఏర్పాటు చేశారు.ఐతే ఈ మద్య వెలుగు సంఘాలలో,రైతుఉత్తత్తి దారుల సేవా సంఘాలలో నిధులు దుర్వి నియోగం పై వ్యార్తాకథనాలు రావడం తో వార్తాకథనాలు రాసిన జర్నలిస్టు పై దాడి చేసిన సంఘటన నేపత్యం లో మొదటి సారి 14 మంది పైన,రెండవ సారి ఐదు మంది పైన యఫ్.ఐ.ఆర్ అయ్యింది.ఈ విషయమై వెలుగు రైతుఉత్పత్తి దారుల సంఘం లో సమాచార హక్కు చట్టం 2005 ద్వారా రికార్డుల వెరిఫికేషన్ కొరకు ధరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భం గా సదరు కార్యాలయం అధికారులు రికార్డు పరిలీలనకు 24 వ తేది రమ్మని తెలియ జేశారు.ఈ రోజు సెంటర్ ఫర్ ఆక్ట్ అండ్ రైట్స్ అధ్యక్షురాలు ఉత్తరాది గీత,ఉత్తరాది హరిప్రసాద్ ల సమక్షం లో రికార్డుల తనిఖీ చేయడం జరిగింది.ఐతే వారు ఇచ్చిన సమాచారాని,రికార్డులకు చాలా వరకు తేడాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, అలాగే సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం స్వచ్ఛందముగా వెల్లడించవలసిన 17 అంశముల నివేదికను ఇవ్వలేదని, అసంపూర్తి సమాచారం ఇచ్చారని, మొదటి అప్పీళ్ళు చేశామని తెలిపారు.

## అంబేడ్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన......
# దుండగులను కఠినంగా శిక్షించాలి



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 24: అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర సన ప్రదర్శనలో మాలమహానాడు మండల యూత్ ప్రెసిడెంట్ మల్లి కార్జున రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనాసి వెంకట్రామయ్య మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేయటం రాజకియ కోణంలో చూడాలా లేకపోతే ఏంటి అనేదానిపై మాల మహానాడు పూర్తిగా నిజ నిజాలను బయటపెట్టే విధంగా పోలీసులతో కాకుండా సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు చేయాలని దేశంలో అన్ని కులాలు కూడా అంబేద్కర్ ని ఆరాధిస్తున్నారు. ఇలాంటి సంద ర్భాల్లో మరి చెప్పుల దండ వేయటం సమాజంలో సిగ్గుచేటు అని ప్రభుత్వాలు ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని చట్టాలు కూడా విగ్రహాల జోలికి వస్తే చాలా తీవ్ర పరిణామాలు ఉండేలా చట్టాల సవరణలు చేయాలని విగ్రహానికి చెప్పుల దండ వేసిన దండగలను కఠినంగా శిక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ అంబేద్కర్ సేవా సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండ్లూరు రాజేశ్వరి, మాలమహానాడు మహిళా అధ్యక్షురాలు నంద్యాల నాగేశ్వరమ్మ, బిస్మిల్లా ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు రహమత్ పీర్, పట్టణ ఉపాధ్యక్షులు వి. చంద్రశేఖర్, ఆటో కార్మికులు మస్తాన్, ఖాదర్ వలి, బాబు నాయుడు,విశ్రాంత ప్రధానో పాధ్యాయులు చింతకాయల రామమూర్తి,బి.సి.నాయకులు చక్కెర వెంకటరమణ మాలమహానాడు కార్యవర్గ సభ్యులు అర్పింట్ రెడేప్ప అంబటి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## మరదవాడ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంను....
# సందర్శించిన జిల్లా టాస్క్ ఫోర్స్ వైద్య బృందం.



వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 24: వరదయ్యపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మరదవాడ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో సోమవారం తిరుపతి జిల్లా మెడికల్ టాస్క్ ఫోర్స్ బృందం డిపిఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది.మొదట ఆరోగ్య కేంద్రం లోని రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బంది, వైద్యాధి కారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఆసుపత్రికి వచ్చే గర్భ వతులకు, బాలింతలకు,కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వివరించడం జరిగింది. ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, జననీసురక్ష యోజన,తదితర ఆరోగ్య పథకాల గురించి వివరించారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య తనిఖీ బృందం (మెడికల్ టాస్క్ ఫోర్స్ అధికారి) డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా గణాంక అధికారి నాగేంద్ర,జిల్లా కార్యక్రమ అధికారి ప్రకాష్,హెల్త్ సూపర్వైజర్ నరేష్,వైద్యాధికారులు డాక్టర్ ఉదయ్ కుమార్,డాక్టర్ ద్వైత,సామాజిక ఆరోగ్య అధికారి మధుసూదన్,ఆరోగ్య పర్యవేక్షకు రాలు జయలక్ష్మి, ఎంఎల్హెచ్పిలు,గ్రామ ఆరోగ్యకార్యదర్శులు,ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన నాయకులు.
## ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు.



వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 24: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయానిధి ద్వారా పేద ప్రజలుకు అండగా నిలబడుతుంది.మీకు కష్టం ఎదురైనప్పుడు మీకు పెద్ద కొడుకుగా ఆదుకుంటానని సీఎం నారా చంద్ర బాబు నాయుడు చెప్పి ఉన్నారు. ఆసుపత్రికి పెట్టిన ఖర్చులలో తన వంతు సహాయంగా ముఖ్య మంత్రి తన సహాయ నిది నుండి కొంత మొత్తాన్ని చెక్కులు రూపంలో అంద జేస్తున్నారు. అందులో భాగంగా వరదయ్య పాలెం కు చెందిన కల్లూరు సుదేవ్ %ఎ/శీ% కల్లూరు పుష్ప కు రూ. 1,52,306/-,కిలారి మాధవ నాయుడు కు రూ.30,000/-, ఎస్ అశోక్ కు రూ.20,000/-, చెక్కును అందజేయడంతో పాటుగా,ముఖ్యమంత్రి ఒక లేఖను కూడా పంపారు.ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో టీడీపీ నాయకు లు బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంకు, కూటమి నాయకులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జి పన్నెం నిర్మల్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పవన్ కుమార్ శ్రీరామినేని, పార్ల మెంట్ అధికార ప్రతినిధి నూతల పాటి హరిప్రసాద్,టీడీపీ మండల ప్రధాన కార్య దర్శి దశరదన్,సీనియర్ టీడీపీనాయకుడు నూతలపాటి శ్రీనివాసులు నాయుడు, చల పతి నాయుడు,కేతినేని మోహన్ నాయుడు,నాగరాజు,గుత్తి త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సేవే పరమార్థం డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు




శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 24: శ్రీకాళహస్తి పేదల సేవే తన పరమార్థమని ప్రముఖ సంఘ సేవకులు,శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వ రబాబు చెప్పారు. వేసవిని పురస్కరించు కుని రేణిగుంట మండలం గుత్తివారిపల్లె ప్రాధమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం 176మంది విద్యార్థులకు ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లా డుతూ వైద్యుల సూచనల మేరకు తాను శ్రీకాళహస్తి,తొట్టంబేడు,ఏర్పేడు,రేణిగుంట మండలాల్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లు, అంగన్వాడీ కేంద్రాల్లో చదివే విద్యార్థి లకు ఓఆర్ఎస్, గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు.వీటి వలన విద్యార్థులు వడదెబ్బ బారిన పడకుండా ఉంటారని కోటేశ్వర బాబు అభిప్రాయపడ్డారు. ఈ నాలుగు మండలాల్లో రెండు వేల మంది విద్యార్థుల కు వీటిని పంపిణీ చేయాలని తాను లక్ష్యం గా ఎంచుకున్నానన్నారు. పేదలకు సేవ చేయాలనే ఆశయంతో ఈ కార్యక్రమం చేపట్టానన్నారు. ఈ సేవలో ఉన్న సంతృప్తి ఎందులో లేదన్నారు. భవిష్యత్తులో పేదల కు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఈ సందర్భంగా కోటేశ్వరబాబు తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ వద్దు ....
# విలువైన జీవితమే ముద్దు...
## ఎస్సై సుమన్



ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 24: క్రికెట్ బెట్టింగ్లు వద్దు విలువైన జీవితమే ముద్దు అని ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ అన్నారు. సోమవారం ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై సుమన్ మాట్లాడుతూ క్రికెట్ బెట్టింగ్ మాయలో పడితే విలువైన జీవితాన్ని కుటుంబాన్ని భవిష్యత్తును కూల్చేస్తుంది తెలిపారు క్రికెట్ ను కేవలం ఒక క్రీడ గా ఆస్వాదించాలి అంతేగాని బెట్టింగ్ మాయలో పడకూడదు.. అలాగే క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే గ్యాంగ్లపై ప్రత్యేక నిగా పెట్టామని ఎవరైనా బెట్టింగ్ కు పాల్పడిన క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే గ్యాంగ్ గా ఉన్నట్లు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం వారు జైలుకే పరిమితం ఎలా చూస్తామని తెలియజేశారు.. ఎస్ ఆర్ పురం మండలంలో ఎక్కడైనా బెట్టింగ్ గ్యాంగ్ ఉన్నట్లు తెలిస్తే 9440900692 కు తెలియజేస్తే వారిపై చర్య తీసుకుంటామని ఎస్సై సుమన్ తెలిపారు.

# యల్లమ్మ తల్లికి అభిషేక పూజలు



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 24: పులిచెర్ల శ్రీ యల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం అమ్మవారికి అభిషేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలం కరించారు. అనంతరం అమ్మవారికి అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు . ఉభయదారులుగా గోటూరి రమణారెడ్డి, గోటూరి సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు, ఆలయ ధర్మకర్త గోటూరి మురళీమోహన్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# వార్డుల వారీ సభ్యత్వ కార్డుల జారీ



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 24: పలమనేరు మున్సిపల్ పరిధిలో తెలుగు దేశం పార్టీ నాయకులు వార్డుల వారీగా పార్టీ సభ్యత్వకార్డులను సోమవారం నుంచి జారీ చేశారు. పట్టణంలో 26 వార్డులుండగా ఆయా వార్డు ఇంచార్జిలతో పాటు యూనిట్, క్లస్టర్ మరియు బూత్ ఇంచార్జిలకు ఆ బాధ్యతలు అప్పగించగా ఆ ప్రక్రియ ను చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ నాయ కులు కార్యకర్తలతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ,పట్టణ అధ్యక్షు లు ఆర్.బీ.సీ. కుట్టి, ప్రధాన కార్యదర్శి గిరిబాబు,సుబ్రహ్మణ్యం గౌడ్,ఖాజాపిర్, కోటి,మదన్,సురేష్,బాబాజన్,మోహన్ తదితరులు ఉన్నారు.

## ఇటీవల మరణించిన కుటుంబాన్ని.....
# పరామర్శించిన ఎమ్మెల్యే



శ్రీసిటీ,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 24: సత్యవేడు మండలం,శ్రీసిటీ, అప్పయ్య పాళ్యం గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ సర్పంచ్ పోలయ్య కుమారుడు కుటుంబాన్ని పరామర్శించిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ,మాజీ టీడీపీ మండల అధ్యక్షులు వి కె ఎన్ భాష, పార్టీ తరుపున ఎలాంటి సహాయ సహకారలు ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రంలో సర్పంచ్ పార్వతి సన్యాసయ్య,మంగయ్య ఫౌండేషన్ ఛైర్మన్,డాక్టర్.సి.విజయ్ కుమార్,వెంకటేశులు నాయుడు, సురేష్ నాయుడు, మాజీ ఎంపీటీసీ మురళి, శైలజ కుమార్, కాటయ్య, చెల్లయ్య, చంద్రమోహన్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ నిధుల నుండి .....
# జిల్లా పరిషత్ హై స్కూల్ కి బోరు మంజూరు.



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 24: చిత్తూరు జిల్లా పలమనేరు నియోజ కవర్గ వీకోట మండలం. మధురమ దొడ్డి జడ్పీ హైస్కూల్ నందు జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరైన బోరును , జిల్లా పరిషత్ చైర్మన్ జి శ్రీనివాసులు దగ్గరుండి బోరు డ్రిల్లింగ్ చేయించి పాఠశాలకు కావలసిన త్రాగునీటి వసతిని అంకితమై ఇవ్వడం అయినది. కార్యక్రమంలో వైఎస్ ఎంపీ లక్ష్మణ్ రెడ్డి వైస్ సర్పంచి ప్రభాకర్ రెడ్డి కన్వీనర్ రాధాకృష్ణారెడ్డి ఎంపీటీసీలు అతావుల్లా హరీష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీఈఎస్ వైద్య కళాశాలలో 17వ పట్టభద్రుల దినోత్సవ కార్యక్రమంలో.....

# గౌరవ అతిథిగా భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ






కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 24: పీఈఎస్ వైద్య కళాశాల ( పి ఈ ఎస్ ఐ ఎం ఎస్ ఆర్), కుప్పం నందు 17వ పట్టభద్రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 145 మంది ఎంబీబీఎస్ (యూజీ) మరియు 84 మంది ఎండి/ఎంఎస్ (PG ) విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ హాజరై, ఉత్తేజకరంగా ప్రసంగం చేశారు. వైద్య వృత్తి సేవా ధర్మంతో కూడినదని, మనుషుల జీవన గమ్యాన్ని మార్చగల శక్తి దీనిలో ఉందని ఆయన పేర్కొన్నారు. న్యాయ మరియు వైద్య వృత్తుల మధ్య సమాంతర గుణాలను గుర్తుచేస్తూ, ఈ వృత్తులు నమ్మకంపై నిలబడినవని చెప్పారు. ఆయన యువ వైద్యులను ప్రజాస్వామ్య ఆరోగ్య విధానాల రూపకల్పనలో భాగస్వాములవ్వాలని కోరారు. గౌరవ అతిథిగా మాజీ మెడికల్ సూపరిండెంట్ డా.ఎల్.కృష్ణ పాల్గొని, పీఈఎస్ఐఎంఎస్ఆర్ అభివృద్ధిని, విద్యార్థుల కృషిని అభినందించారు. కార్యక్రమానికి డా. వి.ఎస్.ఎస్.ఆర్. ర్యాలీ,ఇంచార్జి డీన్, ప్రిన్సిపాల్, పీఈఎస్ఐ ఎస్ఆర్ స్వాగత భాషణం ఇచ్చారు.డా.సురేష్ కృష్ణమూర్తి, మెడికల్ డైరెక్టర్, అధ్యక్ష భాషణం ఇచ్చారు.వారు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, పీఈఎస్ వైద్య కళాశాల స్థాపనార్థక లక్ష్యాలపై దృష్టి సారించారు.ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థిగా డా. ఎ. విజయ్ కుమార్ (ఎంబీబీఎస్ 2019%-%20 బ్యాచ్) ఎంపికైనందున, స్వర్ణ పతకంతో సత్కరించారు. ఈ పురస్కారం విద్యా ప్రావీణ్యం, నాయకత్వ లక్షణాలు, మరియు సమగ్ర వ్యక్తిత్వం ఆధారంగా ప్రదానం చేయబడింది. కార్యక్రమాన్ని డా. సుబ్రహ్మణ్య ఎన్.కె., మెడికల్ సూపరిండెంట్,పి ఈ ఎస్ ఐ ఎం ఆర్ ఎస్, ధన్యవాదాలతో ముగించారు. అతిథులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పిఈ ఎస్ ట్రస్ట్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ పట్టభద్రుల దినోత్సవం విద్యార్థుల జీవితాలలో ఒక గొప్ప మలుపుగా నిలిచింది. వారు వైద్య వృత్తిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా,పిఈ ఎస్ ఐ ఎం ఎస్ ఆర్ ఈ వేడుక ద్వారా సమాజానికి సేవ చేయాలనే సంకల్పాన్ని ప్రతిధ్వనింపజేసింది.

### జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం....

## అందజేస్తున్న డీ ఎల్ సి సభ్యులు

### కొణతం చంద్రశేఖర్, మురళి తదితరులు.



చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 24: చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జరిగిన పీ జీ ఆర్ ఎస్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ విధ్యాధరి కి వికలాంగుల హక్కుల చట్టం - 2016, అమలు జిల్లా కమిటీ చే జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. డి ఎల్ సి కమిటీ ఏర్పాటు చేసిన మొదట్లో అప్పటి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 2023 నవంబర్ నెలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారని, అప్పటి నుంచి నేటి వరకు సమావేశాలను ఏర్పాటు చేయలేదని తద్వారా జిల్లాలోని దివ్యాంగుల దీర్ఘకాలిక సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని తెలిపారు. ఇకన్నైనా ప్రస్తుత కలెక్టర్ సుమిత్ కుమార్ వెంటనే డి ఎల్ సీ సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి మూడు నెలలకు ఒకసారి విధిగా సమావేశాలు జరిగేలా చర్యలు తీసుకుని, వికలాంగుల హక్కుల చట్టం 2016, పటిష్టంగా అమలు జరిగేలా చూడాలని జాయింట్ కలెక్టర్ కి డీ ఎల్ సీ సభ్యులు కొణతం చంద్రశేఖర్, మురళి వినతిపత్రాన్ని అందజేశారు.

## పెద్ద వంక నీకు సెలవింక...



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 24: వి.కోట కీలపల్లి చెరువుకు నీటిని అందించే ప్రధాన కాలువ పేరు పెద్ద వంక...పేరులోనే పెద్ద వంక అని పిలువ బడుతుంది. అనాది గా శతాబ్దాలక్రితం అలనాటి మహారాజులు, నిర్మించిన చెరువులకు నీరు మళ్లించి బీడు భూముల్లో బీజాలు మొలిపించే మహా జల యజ్ఞం చేసినఎందరో రాజుల శ్రమఫలితం చెరువులు, మరువలు, వాగులు, వంకలు,, ప్రకృతి వనరులు,ప్రజలందరి ఉమ్మడి వనరులు ఈ రోజు స్వార్థ రక్కసి కోరల్లో చిక్కి కకా వికలమై పోతున్నాయి.. ఈ కోవకు చెందినదే వి కోట మండలం పట్ర పల్లి కొత్తూరు వద్ద వున్న పురాతన ప్రధాన కాలువ పెద్ద వంక.. ఈ ప్రధాన కాలువ కర్ణాటక రాష్ట్రంలో తాయిలూరు ప్రాంతం నుండీ ప్రవహించి మధ్యలో ఎన్నో చెరువు లకు నీరందించి చిత్తూరు జిల్లాలో వికోట మండలంలో ప్రవేసించి పై పల్లి, కొత్తూరు, పట్రపల్లి, వికోట చెరువులను నీటితో నింపి జల వనరులను సమృద్ధి గావించే ప్రధాన కాలువ పెద్ద వంక..వికోట మండలం గుండా చేపడుతున్న ఎక్సప్రెస్ హై వే నిర్మాణం వలన సంబంధిత గుత్తే దారులు పెద్దవంక ను పూడ్చి వేస్తున్నారు.. ఈ కారణంగా చెరువులకు నీరందక చెరువులు ఎండి ఎడారిగా మారే ప్రమాదం వుంది. కాలువకు అడ్డు కట్ట వలన కట్ట వద్ద వాగు నీరు చేరి స్థానిక పంటపొలాలు నీటితో మునిగి అపా ర పంట నష్టం జరిగి రైతులు సర్వస్వం కోల్పోయే ప్రమాదం దాపురించింది... కావు న అధికారులు ప్రత్యంన్యాయ మార్గాలు చేపట్ట వలసిన అవసరంఎంతైనా వుంది... మండల అధికార పార్టీ నాయకులు తక్షణ మే స్పందించి పెద్ద వంక పూడ్చి వేతను అడ్డుకొని నీటి ప్రవాహానికి ఆటంకం కలుగు కుండా చర్యలు తీసుకొనుటకు ఉన్నతా దికారుల దృష్టికి తీసుకు పోయి స్థానిక ప్రజలకు న్యాయం చేకూర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## విశాఖ మేయర్ పై అవిశ్వాసం.. ?

విశాఖపట్టణం :గ్రేటర్ విశాఖ మేయర్ పీఠం కైవసం చేసుకోవడానికి కూటమి నేతలు స్కెచ్ వేశారు. కలెక్టర్ ను కలిసి మేయర్ హరి కుమారిపై అవిశ్వాస నోటీసు ఇచ్చిన కూటమి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. వైసీపీ తరపున మేయర్ గా ఉన్న గొలగాని వెంకట హరికుమారిపై అవిశ్వాసం పెట్టేందుకు కూటమి కార్పొరేటర్లు కొంత కాలంగా సన్నాహాలు చేసుకుంటున్నారు. వైసీపీకి చెందిన కనీసం ముప్పై మంది కార్పొరేటర్లు ఇప్పటికే పార్టీ ఫిరాయించారు. మొత్తం 99 మంది కార్పొరేటర్లు ఉన్న కార్పొరేషన్ లో ఇప్పుడు వైసీపీకి పాతిక మంది కార్పొరేటర్లు కూడా లేరు. అయినా మేయర్ పీఠాన్ని నిలబెట్టుకుంటామని కొత్త ఇంచార్జ్ కన్నబాబు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ధీమాగా ఉన్నారు. మున్సిపల్ చట్టం ప్రకారం మొదటి సారి ఎన్నికైన తర్వాత నాలుగేళ్ల వరకూ అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం లేదు. ఇప్పుడు మేయర్ పదవి కాలం నాలుగేళ్లు పూర్తయింది ఇప్పటికే పార్టీలో చేరిన వారు.. కూటమి కార్పొరేటర్లు కలిసి మేయర్ ను దింపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుత మేయర్ పై అనేక ఆరోపణలు ఉన్నాయి. మేయర్ అభ్యర్థిగా కూటమి తరపున ఎవరిని ఖరారు చేయాలన్నదానిపై చర్చలు జరుపుతున్నారు. విశాఖ మేయర్ పీఠం వైసీపీ నుంచి జారిపోవడం ఖాయంగా ఉంది. అయితే అమర్నాథ్, కన్నబాబులకు పార్టీ హైకమాండ్ మాత్రం వార్నింగ్ ఇచ్చింది. కార్పొరేటర్లను జారిపోకుండా చూసుకుని కూటమికి షాక్ ఇవ్వాలని ఆదేశించింది. దాంతో వారిద్దరూ తమ శక్తికి మించి ప్రయత్నిస్తున్నారు. కానీ వారి మాటల్ని కార్పొరేటర్లు వినే అవకాశం కనిపించడం లేదు. ప్రస్తు బలం ప్రకారం శాఖపట్నం, అనకాపల్లి కూటమి తరపున గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కలుపుకుని 109 ఓట్లకుగాను, కూటమి బలం 73కు చేరింది. సీపీఐకి చెందిన స్టాలిన్, ముత్తంశెట్టి కూతురు కూటమికే మద్దతు ఇచ్చే అవకాశం ఉంది.విశాఖలో వైసీపీకి ముఖ్య నేతలు ఉన్నారు. మండలిలో ప్రతిపక్ష నేతగా ఉన్న బొత్స సత్యనారాయణ ఇంచార్జ్ గా లేకపోయినా ఉత్తరాంధ్ర సీనియర్ నేతగా... విశాఖ ఎంపీ స్థానానికి ఆయన భార్యతో పోటీ చేయించిన వ్యక్తిగా ఆయన బాధ్యత తీసుకుని మేయర్ పీఠం చేజారకుండా చేయాల్సి ఉంది. అలాగే విజయసాయిరెడ్డి రాజీనామాతో కొత్తగా ఇంచార్జ్ గా నియమితులైన మాజీ మంత్రి కన్నబాబు కూడా ప్రయత్నిస్తున్నారు. గుడివాడ అమర్నాథ్ .. పార్టీ మారిన కార్పొరేటర్లతోనూ చర్చలు జరుపుతున్నారు. వీరి ప్రయత్నాలు ఫలిస్తాయో లేదో చూడాల్సి ఉంది. వచ్చే వారం కౌన్సిల్ సమావేశం నిర్వహించి అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ పెట్టే అవకాశాలు ఉన్నాయి.

### నారా భువనేశ్వరి విజయవంతం చేయండి.


### ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 24: కుప్పం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్.....ఈ నెల 26 నుంచి 29 వరకు కుప్పంలో నారా భువనే శ్వరి పర్యటన ఈ నెల 26న హైదరాబాద్ నుండి బెంగళూరు విమానాశ్రయానికి నారా భువనేశ్వరి చేరుకుంటారు. బెంగళూరు నుండి రోడ్డు మార్గన గుడిపల్లి మండలానికి భువనేశ్వరి చేరుకుంటారు. కుప్పం నియోజకవర్గంలో ఎన్టీఆర్ ట్రస్టుల ద్వారా ప్రజలకు అనేక సేవలు అందిస్తు న్నారు.ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. నారా భువనేశ్వరి మహిళలతో ముఖా ముఖి కార్యక్రమంలో పాల్గొంటారు.

## మాతృభాషలో నోటీసులు ఇవ్వాలి

### డిసిఓకు రెస్కో డైరెక్టర్ల వినతి




కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి24: మాతృభాషలో నోటీసులు ఇస్తే తమకు అనుకూలంగా ఉంటుందని రెస్కో డైరెక్టర్లు విన్నవించారు. గత రెండు రోజుల క్రితం చిత్తూరు జిల్లా సహకార అధికారి (డి సి ఓ) కుప్పం రెస్కో లో జరిగిన విచారణకు సంబంధించిన నోటీసులు ఆంగ్లంలో డైరెక్టర్లకు అందజేశారు. ఈ నోటీసులను ఆంగ్లంలో అందజేసినందువలన తమకు అర్థం కావడం లేదని మాతృభాష ( తెలుగు) లో నోటీసులు ఇస్తే అందుకు అవసరమైన వివరణలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని డైరెక్టర్లు పేర్కొన్నారు. అలాగే తమపై వచ్చిన అభియోగాలు, విచారణ అనంతరం తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలు ఆంగ్లంలో పొందుపరచడం వలన అర్థం కాకపోవడంతో డి సి ఓ ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇవ్వలేని పరిస్థితి ఉన్నందున జిల్లా సహకార శాఖ అధికారులు తదుపరి చర్యలు కోసం మాతృభాషలో నోటీసులు అందిస్తే సమాధానం ఇచ్చేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు పలువురు డైరెక్టర్లు ది పీపుల్ పవర్ ప్రతినిధికి తెలిపారు.

### కుప్పం కోర్టు సందర్శించిన....

### మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 24: కుప్పం బార్ అసోసియేషన్ వారి కోరిక మేరకు గౌరవనీయులు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ కుప్పం కోర్టు సందర్శించారు.కార్యక్రమంలో భాగంగా బార్ అద్యక్షులు కె.సి. చంద్రప్ప జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి ఉదయ కుమార్ కోర్టును ఉద్దేశించి మాట్లాడారు.మాజీ ప్రధాన న్యాయమూర్తి న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడారు,జూనియర్ న్యాయ వాదులను ఉద్దేశించి వారిని ఉత్తేజ పరిచి న్యాయ వ్యవస్థ పటిష్టతకు పాటుపడాలని కోరారు. కోర్టు భవనాన్ని సందర్శించి శిధి లావస్థలో ఉన్న దృష్ట్యా నూతన కోర్టు భవన ఆవశ్యకత గురించి గౌరవ ముఖ్య మంత్రితో కలసి తగిన చర్యలు తీసుకుంటా మని తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ,జూనియర్ సివిల్ జడ్జి వరుణ్ తేజ న్యాయవాదులు సిబ్బంది పాల్గొన్నారు.



### తిరుపతి కోర్టుకు కేసు విచారణ నిమిత్తం....

# హాజరైన కుప్పం ఎమ్మార్పీఎస్ నాయకులు...

తిరుపతి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 24: ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా 2018 వ సంవత్సరంలో మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చినటువంటి రథ యాత్ర విజయవంతం చేయడానికి కుప్పం నుండి తిరుపతికి వెళ్లిన 21 మందిపై తిరుచానూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.సదరు కేసు విచారణకు రావడంతో ఈరోజు అందుబాటులో ఉన్న నాయకులు, కార్యకర్తలు కలిసి తిరుపతి కోర్టు నందు హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మురుగేష్ మాట్లాడుతూ.... మాదిగ జాతి ఆర్థిక, సంక్షేమ,రాజకీయ, విద్యా రంగాలలో ముందుకు వెళ్లాలంటే ఎస్సీ వర్గీకరణ తో మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. ఇలాంటి మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణ సాధనలో పాలు పంచుకోవడం అదేవిధంగా జాతి అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని సందర్భం గా తెలిపారు. విచారణకు హాజరైన వారిలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాపన్న మాదిగ, రామకుప్పం మాజీ



మండల అధ్యక్షులు రామకృష్ణ మాదిగ, సాహిత్యం శాంతిపురం సీనప్ప, రమేష్, మనేంద్రం గ్రామానికి చెందిన గోవిందప్ప, సుధాకర్ , కుప్పం మండలం డికేపల్లి చెందిన జగ్గయ్య, డ్రైవర్ కుమారేషన్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు

### అంగన్వాడి పిల్లలకు నాణ్యమైన బోధన అందించాలి : సిడిపిఓ పద్మ సునంద

ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 24: ఎస్ఆర్ పురం మండలం లో అంగన్వాడీ కార్యకర్తలకు ఆరిమాకులపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మూడు రోజులపాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ఐసిడిఎస్ సిడిపిఓ పద్మ సునంద అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషన్ పఢ్డాయి బి శిక్షణ తరగతులు నిర్వహించామని అన్నారు. ఈ శిక్షణలో 1975లో ఐసిటిఎస్ ప్రారంభం చేసినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ విధంగా మార్పులు చోటు చేసుకున్నాయి ప్రీ స్కూల్స్ విద్యా విధానంలో ఏ విధమైన అభివృద్ధి జరిగిందని ప్రీ స్కూల్ పిల్లలకు మరింత నాణ్యమైన బోధన చేయుటకు అవసరమగు శిక్షణ పిల్లలకి ఏ విధంగా



అందించాలని వాటి గురించి సూచనలను చేశారు. పిల్లల శారీరిక మానసిక సామర్థ్యాలను పెంపొందించడంలో ప్రాముఖ్యత గురించి సూపర్వైజర్ భారతి వివరించారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్యామల ఔట్...?

విజయవాడ : బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామలపై కేసు నమోదైంది. సినీ సెలబ్రిటీలతో పాటు శ్యామల పేరు కూడా నిందితుల జాబితాలో చేరింది.. కాసులకు కక్కుర్తిపడి బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన శ్యామల ఇప్పుడు అరెస్ట్ భయంతో కోర్టులని ఆశ్రయిస్తున్నారు.. శ్యామల బుక్ అవ్వడంతో ఆమెను అధికార ప్రతినిధిగా నియమించుకున్న వైసీపీ ఇరుకున పడింది.. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌కు సంబంధించిన కేసులో వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామలపై కేసు నమోదవ్వడంతో రాజకీయ దుమారం రేగుతోంది. అధికార కూటమి పార్టీలు అటు శ్యామలను, ఇటు వైసీపీని ఒక రేంజ్లో టార్గెట్ చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అధికార ప్రతినిధిగా శ్యామలను నియమించారు. అధికార ప్రతినిధిగా ప్రభుత్వ విధానాలపై ప్రెస్ మీట్‌లు పెడుతున్న శ్యామల విలువలు, ప్రజాసమస్యల గురించి గొప్పగొప్ప స్పీచ్‌లు ఇస్తుంటారు. ఇప్పుడామే జనాన్ని అడ్డంగా దోచుకునే దందాకు ప్రమోటర్‌గా కేసులో ఇరుక్కోవడం తీవ్ర విమర్శల పాలవుతోంది.. అటు కూటమి పార్టీలతో పాటు ఆమె వ్యవహారం వైసీపీలో చర్చనీయాంశంగా మారింది.ఏపీ రాజకీయాల్లో శ్యామల ఎపిసోడ్ హాట్ టాపిక్‌గా మారింది.. తెలంగాణ పోలీసులు శ్యామలతో పాటు పలువురు బుల్లితెర నటులు, యూట్యూబర్లపై హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దీంతో శ్యామల అంశం రాజకీయంగా వైసీపీని ఇరుకున పడేసింది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తూ అమాయకుల జీవితాలతో ఆడుకుంటూ.. కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సోషల్ మీడియాలో విరుచుకుపడుతున్నాయి.వైసీపీ అధికార ప్రతినిధిగా శుద్ధపూస కబుర్లు చెప్పిన శ్యామల చేస్తుంది ఏంటని టీడీపీ,జనసేన, బీజేపీ అభిమానులు ఆమెతో పాటు వైసీపీని కూడా ఒక రేంజ్లో ట్రోల్ చేస్తున్నారు.. శ్యామల ఇష్యూ చర్చల్లో నలుగుతూ తీవ్ర దుమారం రేపుతుండటంతో .. దానిపై వైసీపీ సమాధానం చేప్పుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. అయితే వైసీపీ నాయకులు ఎవరూ దానిపై నోరు మెదపడం లేదు.బెట్టింగ్ క్వీన్ అంటూ మీమ్స్, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైసీపీ అంటే విలాసవంతమైన బెట్టింగ్ పార్టీ అని కొందరు ట్వీట్లు చేస్తూ ఫ్యాన్ పార్టీ ఇమేజ్‌ను మరింత డ్యామేజ్ చేస్తున్నారు. టీడీపీతో పాటు జనసైనికులు శ్యామలపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. పవన్ కళ్యాణ్‌ను ఓడిస్తామని ఎగిరెగిరిపడ్డ శ్యామల ఇప్పుడు బెట్టింగ్ కేసులో బుక్కై ఓడిపోయిందని జనసేన శ్రేణులు ట్రోల్స్ చేస్తున్నారు.బీజేపీ సోషల్ మీడియా వర్గాలు కూడా ఆ మాజీ యాంకర్‌ని ఆడుకునే పనిలో పడ్డాయి. బెట్టింగ్ యాప్‌లతో పేదల డబ్బు దోచుకుని కోట్లు కూడబెట్టడం వైసీపీ నేతలకు అలవాటేనని బీజేపీ అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారట. శ్యామల వ్యవహారంపై అధికార పక్షం నుంచి విమర్శలు దాడి పెరగడంతో వైసీపీ పూర్తిగా డిఫెన్స్‌లో పడ్డట్లైంది. అధికార ప్రతినిధిగా ఉన్న శ్యామల బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసుల్లో ఇరుక్కోవడంతో వైసీపీలో కూడా పెద్ద చర్చే జరుగుతోందంట.శ్యామల ప్రభావం పార్టీ ఇమేజ్‌ను మరింత దెబ్బతీసే అవకాశం ఉందని వైసీపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారట. ఎన్నికల ముందు పార్టీలోకి వచ్చిన శ్యామలను అధికార ప్రతినిధిగా నియమించడాన్ని కొందరు నేతలు తప్పుపడుతున్నారంట. ఎలాంటి రాజకీయ అనుభవం లేకుండా, పార్టీకి ఎలాంటి సేవ చేయకుండా.. బుల్లితెర మీద నుంచి డైరెక్ట్‌గా పార్టీలోకి వచ్చిన శ్యామలకు అంత ప్రయారిటీ ఇచ్చి.. సెల్ఫ్‌గోల్ చేసుకున్నామని వైసీపీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయంట.పార్టీ అధ్యక్షుడు జగన్‌కి తెలిసే శ్యామలను అధికార ప్రతినిధిగా ప్రకటించారా.. లేదా కోటరీ హస్తం ఉందా అనే సందేహాలను కొందరు నాయకులు వ్యక్తం చేస్తున్నారట. శ్యామలను అధికార ప్రతినిధిగా నియమించడం వెనక పార్టీలోని కోటరీ హస్తం ఉందనే అంశాన్ని తెరపైకి తీసుకువస్తున్నారట.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036